B.K. YADAV FOUNDATION
ONE PERSON CAN MAKE DIFFERENCE

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

ఆదివారం,
సెప్టెంబరు 14, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## సరికొత్త విద్యా విధానాన్ని

# తీసుకొద్దాం

### ఈ విధానం వచ్చే 25 ఏళ్ల వరకు దిశా నిర్దేశం చేసేలా ఉండాలి

- తెలంగాణ విద్యా విధానం ఖరారు కమిటీ సమావేశంలో సీఎం రేవంత్
- భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో బోధన సాగాలి
- ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కల్పించాలి
- నిరుపేదలకు మేలు జరగాలి.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలి
- మేధావులు, విద్యావేత్తలు ఈ మేరకు సలహాలివ్వాలన్న ముఖ్యమంత్రి
- మౌలిక వసతులపై ప్రత్యేక విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడి

హైదరాబాద్: రాష్ట్ర విద్యా విధానంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీన్ని సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. సరికొత్త తెలంగాణ విద్యా విధానం తీసుకురావాలన్నది ప్రభుత్వ ఆలోచన అని వెల్లడించారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారిలో జ్ఞానం కొరవడిందని, జ్ఞానం ఉన్న వారికి భాషలో పట్టు లేదని అన్నారు. ఈ రెండూ ఉన్న వారిలో నైపుణ్యం ఉండటం లేదని చెప్పారు. దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నప్పటికీ, ఆ స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగవ్వడం లేదని చెప్పారు. ఈ కారణంగా ఉద్యోగాలను సొంతం చేసుకోవడంలో యువత వెనుకబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భాష, జ్ఞానం, నైపుణ్యాలు,

- మిగతా 2వ పేజీలో

# రాష్ట్రంలోని అన్నివర్గాలను ప్రభుత్వం వేధిస్తోంది

- సీఎం వేధింపుల వల్లే మెట్రో నుంచి ఎల్‌అండ్‌టీ నిష్క్రమణ
- త్వరలో ఎమ్మార్ ఆస్తులను అమ్మే ప్రయత్నాల్లో సీఎం
- జైపాల్ రెడ్డి కుటుంబ భూముల కోసమే ఫోర్త్ సిటీకి రోడ్డు
- రేవంత్ ముమ్మాటికీ బీజేపీ మనిషి, ఎంపీలను అమ్మేశారు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలపై నిరంకుశత్వాన్ని చూపుతోందని మండిపడ్డారు. గ్రూప్ 1 అభ్యర్థులు, విద్యార్థులు కనీసం రౌండ్ టేబుల్‌సమావేశం నిర్వహించుకునే పరిస్థితి కూడా లేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కేటీఆర్ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. 'సీఎం రేవంత్ బెదిరింపులు, ముడుపుల కోసం వేదింపులు తట్టుకోలేక హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టీ సంస్థ వైదొలుగుతోంది. గతంలో ఎల్‌అండ్‌టీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌ను జైల్లో పెడతానని బెదిరించారు. గతంలో వివాదాస్పదమైన ఎమ్మార్ సంస్థ ఆస్తులను కూడా కమీషన్ల కోసం రేవంత్‌రెడ్డి త్వరలో అమ్మబోతున్నారు. పలు కంపెనీలపై గతంలో

- మిగతా 2వ పేజీలో

# 'జీఎస్టీ' దెబ్బ గట్టిగానే!

జీఎస్టీ రేట్ల శ్లాబ్‌లు తగ్గించడంతో రాష్ట్ర ఖజానాకు భారీ గండి

ప్రాథమిక అంచనాలు సిద్ధం చేసిన పన్నుల శాఖఅధికారులు.. ఐరన్ అండ్ స్టీల్, ఆటోమొబైల్స్,ఎఫ్ఎంసీజీ రంగాల్లో నష్టం ఎక్కువగా వచ్చే అవకాశం








# చొరబాటుదారుల కోసం కాంగ్రెస్ యాత్రలా?

- వారి ఓట్లతో ఎన్నికల్లో నెగ్గడానికి కుట్రలు
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆగ్రహం

న్యూఢిల్లీ: విపక్ష కాంగ్రెస్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా ఆ పార్టీ యాత్రలు చేస్తోందని మండిపడ్డారు.

# హైదరాబాద్ కకావికలం



నగరం మరోసారి తడిసిముద్దయింది. బుధవారం రాత్రి కుంభవృష్టి బీభత్సం సృష్టించింది. అర్ధరాత్రి వరకు ఏకధాటిగా ఐదు గంటలపాటు కురిసిన భారీ వర్షంతో నగర జన జీవనం అతలాకుతలమైంది. ఆకాశానికి చిల్లుపడిందా? అన్నట్లుగా కురిసిన వర్ష ఉధృతితో నగర వాసులు బెంబేలెత్తిపోయారు. వర్షం దాటికి నిమిషాల వ్యవధిలోనే రోడన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు అపార్ట్‌మెంట్లతోపాటు ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. ప్రధాన రహదారులపై మోకాళ్ల లోతు నీరు వచ్చి చేరగా, డ్రైనేజీ, ఓపెన్ నాలాలు పొంగిపొర్లాయి. మెట్రో స్టేషన్లు, బ్రిడ్జిల కింద భారీగా నీరు చేరింది. పలు ప్రాంతాల్లో వరద నీటి ధాటికి వాహనాలు కొట్టుకుపోయాయి.

# నేటినుంచి ఏపి అసెంబ్లీ సమావేశాలు

- అధికారులతో సమీక్షించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- వైకాపా ఎమ్మెల్యేలు సభకు రావాలని సూచన

అమరావతి: రాష్ట్ర నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:00 గంటలకు శాసనసభ, 10:00 గంటలకు శాసన మండలి సమావేశాలు మొదలవుతాయి.




# ఇజ్రాయెల్ అధీనంలోకి గాజా

- ఆ నగరంపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం
- ఇప్పటికే 75% భూభాగం స్వాధీనం
- వైమానిక దాడుల్లో పలు భవనాలు నేలమట్టం
- ఉధృతంగా కొనసాగుతున్న భూతల దాడులు
- తీరప్రాంతాలకు వెళ్లిపోతున్న గాజా వాసులు
- రెండేళ్ల యుద్ధంలో 65 వేలకు చేరిన మృతులు



# విదేశీ విద్య పరీక్షలో ఉత్తీర్ణత కాలేదని మనస్థాపంతో రాసాల జయంత్ సాగర్ మృతి

**అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్**

**జయంత్ సాగర్ మృతదేహానికి నివాళులర్పించిన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర - కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి**

**జయంత్ సాగర్ మృతి చెందడం బాధాకరం: మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి**










యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, యాదాద్రి సగర భగీరథ ఆత్మ గౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్ ఏకైక కుమారుడు రాసాల జయంత్ సాగర్ (23) విదేశీ విద్యను చదవాలని (జి ఆర్ ఏ) ఎగ్జామ్ లో స్వల్ప మార్కులతో ఫెయిల్ అయ్యానని మనస్థాపం చెంది తన నివాసంలో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందాడు, విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సగర కాలనీ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు, ఆ గ్రామంలో కాలనీలో జయంత్ సాగర్ అంటే వినయం, క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవం కలిగి ఉన్న యువకుడని ప్రతి ఒక్కరూ జయంత్ సాగర్ ని స్మరించుకున్నారు, స్థానిక యువకులు మాట్లాడుతూ జయంత్ సాగర్ విదేశీ విద్యను అభ్యసించి నా కుటుంబానికి నా గ్రామానికి పేరు తీసుకొస్తానని తరచూ చెప్తుండేవాడని తెలిపారు, రాసాల జయంత్ సాగర్ మృతదేహానికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షు లు శేఖర్ సగర, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, సర్పంచుల ఫోరం రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్, హలో పార్టీల నాయకులు, రాసాల జయంత్ అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, పలు పార్టీల నాయకులు, రాసాల వెంకటేష్ సాగర్ మిత్రులు మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, రంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సంగిశెట్టి ధనుంజయ్, కేశెట్టి దశరథ, గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, గ్రామ ప్రజలు, యువజన సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు పాల్గొని రాసాల జయంత్ సాగర్ మృతి చెందడం బాధాకరమని తెలిపారు

# ప్రపంచాన్ని శాసిస్తున్నాం: రాజ్‌నాథ్



మన భారతీయులను మతం అడుగుతూ చంపారని ఆయన తెలిపారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన సైనికులు తీవ్రవాది మసూద్ అజర్‌ను మట్టుబెట్టారని, స్థావరాలను ధ్వంసం చేశారని ఆయన చెప్పారు. మన సైనికులు చాటిన సత్తాను ప్రపంచం అంతా ఆసక్తిగా గమనించిందని ఆయన తెలిపారు. దేశంలో ఎన్ని విభేదాలు ఉన్నా దేశం విషయంలో అందరూ కలిసి ఒకే మాటపై ఉంటామని, దేశ రక్షణ, భద్రత విషయంలో ఏకతాటిపై ఉంటామన్నారు. మన దేశం ఇప్పుడు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగిందని ఆయన తెలిపారు. నాడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్లే నిజాం తన ఓటమిని అంగీకరించి లొంగి పోయాడని ఆయన చెప్పారు. దీంతో భారత్‌లో హైదరాబాద్ రాజ్యం విలీనమైందన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలో నడుస్తామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. జాతీయ సమర్థతను దెబ్బ తీసే కుట్రలను తిప్పికొడతామన్నారు. పటేల్ కన్న కలలకు అనుగుణంగానే ప్రధాని నరేంద్ర మోడి పాలన సాగుతున్నదని ఆయన చెప్పారు. భారత్‌ను ఎవరూ తక్కువ అంచనా వేయవద్దని కళ్ళలో కళ్ళు పెట్టి చూసే సాహసాన్ని శత్రువులు చేయలేరని అన్నారు.

**తెలుగులో నమస్కారం..**

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తొలుత తెలుగులో 'అందరికీ నమస్కారం, జోహార్ తెలంగాణ' అని చెప్పి ఆ తర్వాత హిందీలో ప్రసంగాన్ని ప్రారంభించారు.

**త్యాగధనుల ఫలితమేః కేంద్ర మంత్రి షెకావత్**

కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రసంగిస్తూ ఎంతో మంది త్యాగాల ఫలితంగా, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ ఉక్కు పాదం మోపడంతో నియంత నిజాం దిగి వచ్చాడని అన్నారు. తన కుటుంబ సభ్యులు కూడా నాడు నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని ఆయన చెప్పారు.

**మజ్లీస్ నేతలకు వంగి, వంగి దండాలా?: కిషన్ రెడ్డి గరం**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ మజ్లీస్ నేతలకు భయపడి చరిత్రను వక్రీకరిస్తున్నారని, విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరిపేందుకు జంకుతున్నారని విమర్శించారు. మజ్లీస్ నేతలకు వంగి, వంగి దండాలు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. మూడేళ్ళ తర్వాత అధికారంలోకి రాగానే అధికారికంగా జరుపుకుందామని ఆయన తెలిపారు. ఖాసీం రజ్వీ నేతృత్వంలో మజ్లీస్ వారి ఆగడాలు జరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం గురించి పాఠ్యాంశాల్లో చేర్చలేదని ఆయన విమర్శించారు. కర్నాటకలో అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించినప్పుడు మన వాళ్ళకు ఏమి రోగం వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

**కేంద్ర మంత్రి బండి ధ్వజం**

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రసంగిస్తూ ఒక పార్టీ మెప్పు కోసం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని పరోక్షంగా మజ్లీస్ పార్టీని దుయ్యబట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాలు జరుగుతున్నాయని విమర్శించారు. బిజెపి అధికారంలోకి రాగానే బ్రహ్మాండంగా జరుపుకుందామని ఆయన తెలిపారు. నిజాం నిరంకుశ పాలనలో మహిళలపై అత్యాచారాలు జరిగాయని, అర్ధనగ్నంగా ఊరేగించారని, ఉర్దూ బలవంతంగా నేర్చుకోవాల్సి వచ్చిందని ఆయన చెప్పారు. పరకాలలో జాతీయ జెండా ఎగుర వేసిన వారిని చంపారని ఆయన తెలిపారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం రోజే ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం కావడం, విశ్వకర్మ జయంతి కూడా ఉండడం సంతోషకరమని అన్నారు. బిజెపి సహకారం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడి 12 లక్షల కోట్ల రూపాయలు విడుదల చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వివరించారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉదయం 9 గంటలకు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుని సర్దార్ పటేల్ విగ్రహానికి, హైదరాబాద్ విమోచన అమర వీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఆర్మీ వాహనం (ఓపెన్ టాప్ జీప్)పై నిలుచొని సైనిక బలగాల పరేడ్‌లో పాల్గొన్నారు. అనంతరం వివిధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ కళారూపాలను తెలియజేసే మంగళవాయిద్యాలు, నాద స్వరం, కోలాం, బాంద్రీ, లంబాడి, బోనాలు, మద్య, కొమ్మ కోయ, గుస్సాడి కళాకారుల ప్రదర్శనను కేంద్ర మంత్రులు వీక్షించారు.

# ఇజ్రాయెల్ అధీనంలోకి గాజా

**ఆ నగరంపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం**

**ఇప్పటికే 75% భూభాగం స్వాధీనం**

**వైమానిక దాడుల్లో పలు భవనాలు నేలమట్టం**

**ఉధృతంగా కొనసాగుతున్న భూతల దాడులు**

**తీరప్రాంతాలకు వెళ్లిపోతున్న గాజా వాసులు**

**రెండేళ్ల యుద్ధంలో 65 వేలకు చేరిన మృతులు**

గాజా/టెల్‌అవీవ్, సెప్టెంబరు 17: ఇజ్రాయెల్ వైమానిక దాడులతో పాటు భూతల దాడులు కూడా తోడవడంతో గాజా ధ్వంసమైపోతోంది. బహుళ అంతస్థుల భవనాలు క్షణాల్లో నేలమట్టమవుతున్నాయి. గాజాపై ఇప్పటికే 75 శాతం నియంత్రణ తెచ్చుకున్న ఇజ్రాయెల్ పూర్తి పట్టుకోసం భూతల దాడులు ముమ్మరం చేసింది. దీనికి తోడు గాజా సిటీలో ఇప్పటికీ 3 వేల మంది హమాస్ ఉగ్రవాదులు ఉన్నారని వారిని అంతమొందిస్తేనే తమ లక్ష్యం నెరవేరుతుందంటూ దాడులు కొనసాగిస్తోంది. గాజాలో ఇజ్రాయెల్ మారణహెూమం సృష్టిస్తోందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెలువడినా ఐడీఎఫ్ ఉధృతంగా దాడులు చేస్తోంది. దాడులు విధ్వంసకరంగా మారడంతో గాజా సిటీ నుంచి వేలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తీరప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. తీర ప్రాంత రహదారి పూర్తిగా వాహనాలతో నిండిపోయింది. సిటీని వీడాలన్న ఐడీఎఫ్ హెచ్చరికలతో ముందుగానే మూడున్నర లక్షల మంది తీరప్రాంతాలకు వెళ్లిపోగా భూతల దాడుల తర్వాత మరో 3 లక్షల మంది గాజా నగరాన్ని విడిచిపెట్టారని సమాచారం. ఇజ్రాయెల్ దాడుల్లో గత రెండేళ్లలో 65,062 మంది పాలస్తీనియన్లు మృతిచెందగా 1,65,697 మంది గాయపడ్డారు.యెమెన్‌లోని హెుదైడాలో ఉన్న హౌతీల ఆయుధ స్థావరాలపై ఇజ్రాయెల్ భారీగా వైమానిక దాడులు జరిపింది. దీంతో హౌతీలు తమ గగనతల రక్షణ వ్యవస్థను క్రియాశీలం చేశారు. ఈ కారణంగా ఇజ్రాయెల్ విమానాలు తికమకపడి వెనుతిరిగాయని హౌతీల అధికార ప్రతినిధి ప్రకటించారు. ఆ తర్వాత హౌతీలు ఇజ్రాయెల్‌పైకి రాకెట్లు ప్రయోగించడంతో జెరుసలెంతో పాటు టెల్ అవీవ్‌లో సైరన్లు మోగాయి. హౌతీల రాకెట్లను కూల్చేశామని ఐడీఎఫ్ ప్రకటించింది. గాజాపై భారీ దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించాలని యూరోపియన్ యూనియన్ యోచిస్తోంది. అయితే ఏకాభిప్రాయం కుదరడం లేదు. జర్మనీ, హంగేరీ, చెక్ రిపబ్లిక్ వంటి దేశాలు వ్యతిరేకిస్తుండగా స్పెయిన్, ఐర్లాండ్ దేశాలు ఆంక్షలను సమర్థిస్తున్నాయి. మరోవైపు తమపై ఆంక్షలు విధించాలన్న ఈయూ యోచనను ఇజ్రాయెల్ తప్పుబట్టింది.



# హైదరాబాద్ కకావికలం

నగరం మరోసారి తడిసిముద్దయింది. బుధవారం రాత్రి కుంభవృష్టి బీభత్సం సృష్టిం చింది. అర్ధరాత్రి వరకు ఏకధాటిగా ఐదు గంటలపాటు కురిసిన భారీ వర్షంతో నగర జన జీవనం అతలాకుతలమైంది. ఆకాశానికి చిల్లుపడిందా? అన్నట్లుగా కురిసిన వర్ష ఉద్ధృతితో నగర వాసులు బెం బేలెత్తిపోయారు. వర్షం దాటికి నిమిషాల వ్యవధిలోనే రోడన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు అపార్ట్‌మెంట్లతోపాటు ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. ప్రధాన రహదారులపై మోకాళ్ల లోతు నీరు వచ్చి చేరగా, డ్రైనేజీ, ఓపెన్ నాలాలు పొంగిపొర్లాయి. మెట్రో స్టేషన్లు, బ్రిడ్జిల కింద భారీగా నీరు చేరింది. పలు ప్రాంతాల్లో వరద నీటి ధాటికి వాహనాలు కొట్టుకుపోయాయి.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవము మరియు ప్రధాని మోదీజీ 76వ పుట్టినరోజు వేడుకలు...

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ ఇంచార్జ్ జిల్లా నాయకులు బొడిగ అశోక్ గౌడ్ మాట్లాడుతూ 1947లో బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం ఎందరో తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగాలతో, సర్దార్ వల్లభభాయ్ పటేల్ సైనిక చర్యతో నిజాం నవాబ్ కబంధ హస్తాల నుండి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం వచ్చింది అని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గతంలో బి ఆర్ యస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. రానున్నది బిజెపి ప్రభుత్వమేనని అప్పుడు అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా మనదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ 76వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రధానిగా కీర్తి ప్రతిష్టలు పొందిన యుగపురుషుడు మోదీకి అని, ఆయన కృషి వల్ల నిస్వార్థ పాలన వల్ల దేశం అవినీతిరహిత, ఉగ్రవాద రహిత సుసంపన్న దేశంగా కీర్తించబడుతుందని అన్నారు.



అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఇత్తడి కళాకారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సీనియర్ నాయకులు మేకల సుదర్శన్ రెడ్డి, చిలుకూరి అశోక్, జిల్లా పార్టీ కోశాధికారి కాసాల జనార్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి,

# ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 17:-( వార్త మిర్రర్) స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సందర్భంగా మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ జె.వెంకటరెడ్డి, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఐసీడీఎస్ అర్బన్ పీఓ రేఖల మమత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శర్మ మాట్లాడుతూ ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు మొదటి రోజు ప్రతి గ్రామంలో క్లిష్టమైన శానిటేషన్ పనులు ఇండ్ల మధ్యలో ఉన్న పెంట కుప్పలు గుర్తించి కార్యక్రమము పూర్తి అయ్యేవరకు అక్టోబర్ 2వరకు వాటిని తొలగించవలెను. రద్దీ ఉన్న ప్రదేశాలలో కూరగాయల మార్కెట్లలో తినుబండారములు విక్రయించే ప్రదేశాలలో ఇండ్ల మధ్యన, అన్ని పాఠశాలలో అంగన్వాడి సెంటర్లలో శానిటేషన్ పనులు నిర్వహించాలన్నారు.. సఫాయి కార్మికులు, ఒంటరి వితంతువులకు హెల్త్ చెకప్ చేయించాలన్నారు. పర్యావరణ సంరక్షణకు మొక్కలు నాటించాలన్నారు. బహిరంగ మలమూత్రములు విసర్జన లేకుండా గ్రామాన్ని ఓడిఎఫ్ ప్లస్ గా తీర్చిదిద. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 25న ప్రతి గ్రామంలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాథ్ ప్రజల భాగస్వామ్యంతో శానిటేషన్ పనులు నిర్వహించాలన్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవం లో పాల్గొన్న శ్రీరాములు యాదవ్

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ %-% భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా, నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు "జై తెలంగాణ %-% జై భారత్" నినాదాలతో వేదిక మార్మోగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం అనేది తెలంగాణ ప్రజల త్యాగం, పోరాటం, ధైర్యానికి చిరస్మరణీయ దినం,నిజాం పాలనను ముగించి స్వేచ్ఛ సాధించిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాల్సిన రోజు,ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి నిలబడాలని ప్రభావవంతంగా పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్ రమాదేవి శ్రీనివాస్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి నవార్ శ్రీనివాస్ రెడ్డి కొంతం సంపత్ రెడ్డి కళ్లెం లక్ష్మారెడ్డి రావుల మల్లేష్ రాష్ట్ర నాయకులు దాల సందీప్ జిల్లా నాయకులు కుంటి భాస్కర్ అగ్రిసెట్టి సైదులు కొంత మురళీధర్ రెడ్డి జగదీశ్వర్ రాజు లోకం నర్మదా పద్మ లోకం శ్రీనివాస్ గౌడ్ మంగపతి నాయక్ సామ సుధాకర్ రెడ్డి శీను నాయక్ బంగారు రాహుల్ క్యారగారి అరవింద్ కందికంటి కిరణ్ గౌడ్ రమేష్ నాయక్ నవారు బంగారు సురేష్ రోహిత్ రెడ్డి బిట్టు చైతన్య అభిలాష్ రెడ్డి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్పొరేషన్ ప్రతినిధులు, శక్తి కేంద్రం బూత్ అధ్యక్షులు, మహిళా మోర్చా, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు




## కిష్టంపేట భవాని సేన నూతన కార్యవర్గం 2025 ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో బుధ వారం రోజున భవాని సేన నూతన కార్యవర్గం (2025)ను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. చల్ల జితేందర్ (క్యాషియర్), గజేంగి వెంకటేష్, భోగ నీరజ్, ఆకుల అరుణ్, చల్ల శ్రీకర్ సలహా దారులుగా భోగ హరి కృష్ణ, సిరిపురం సురేష్, వేములవాడ మహేష్, గుర్రం రాజు, ముల్క విజయేంద్ర ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని గ్రామ ప్రజలు స్థానిక నాయకులు అభినందించారు.





## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విశ్వకర్మ పూజ, హోమము కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజోజి మురళి, ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్, కోశాధికారి గట్టుపెల్లి నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు సంకోజి అశోక్, పురోహితులు గట్టుపెల్లి రమేష్ కుమార్, పిప్పోజీ మహేందర్ బాబు, చింతల అజయ్ కుమార్, సంఘ సభ్యులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ సెప్టెంబర్ 17:-( వార్త మిర్రర్) తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యం అంటే మన తెలంగాణ అన్నారు. భారత సమాఖ్యలో విలీనమైంది ఈ రోజు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ, బ్లాక్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, గ్రామ శాఖ, ఎన్ఎస్ఐయు, ఐఎన్టీయుసి, నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## గోవు పర్యావరణ పరిరక్షణ లో శాస్త్రీయ విజ్ఞానం - గో విజ్ఞాన పరీక్షలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో గోవు పర్యావరణ పరిరక్షణ లో శాస్త్రీయ విజ్ఞానం – గో విజ్ఞాన పరీక్షలు 2025 , లెవెల్ -1 జడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ పాఠశాల యందు నిర్వహించడం జరిగింది. ఇందులో 67 మంది విద్యార్థులు ఈ పరీక్ష లో పాల్గొన్నారు. ఇందులో గో సేవ ప్రముఖ్ శ్రీ గద్దె సుమన్ , ఎనుగందుల రమేష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, ఉషకోల రాము పాల్గొని గో సంరక్షణ బాధ్యత అందరిదని తెలపడం జరిగింది.



## కల్వకుర్తి లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నందు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా యజ్ఞం యాగాదులు, అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ వేడుకలు టెంపుల్ అధ్యక్షుడు యాదగిరి చారి, రమేష్ బాబు, శ్రీనివాస చారి, మన్మధ చారి , గుండోజు గంగాధర్,యాదగిరి చారి, వెంకటేశ్వర్ల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.




## ఓటర్ల జాబితా ప్రత్యేక విశేష సవరణపై బి ఎల్ ఓ అధికారుల సమావేశం

మిర్యాలగూడ సెప్టెంబర్ 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ అసెంబ్లీ-88 నియోజకవర్గం పరిధిలో రాబోయే ఓటర్ల జాబితా ప్రత్యేక విశేష సవరణ -2025 కు సంబంధించి బూత్ స్థాయి అధికారుల (బిఎల్ఓలు) సమావేశం బుధవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లో సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్-కలెక్టర్ బూత్ స్థాయి అధికారులతో సమీక్షించి, సవరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సమగ్ర సూచనలు చేశారు.సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లుసురేష్ కుమార్, రఘు, కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, (ఎలెక్షన్), ఎస్ఎ అబ్బాస్, సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసిన సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ సెప్టెంబర్ 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండల పరిధిలోని తడకమళ్ళ గ్రామం నుండి ఎటువంటి వేబిల్ లేకుండా అనుమతిలేని అక్రమంగా ఇసుక ట్రాక్టర్ తరలిస్తుండగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తనిఖీ చేసి, పట్టుకొని అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేశారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నియమావళిని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సహజ వనరులను సంరక్షించడంలో ప్రజలు సహకరించి, అక్రమంగా ఎవరైనా ఇసుక తరలిస్తే వారి వివరాలు, కార్యకలాపాలను అధికారులకు తెలపాలని చేశారు. తనిఖీలో తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య, ఆర్ఐలు రామకృష్ణ, కృష్ణయ్య ఉన్నారు.




## ఎంసిపిఐయు ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

మిర్యాలగూడ , సెప్టెంబర్ 17:-( వార్త మిర్రర్) వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభ ఎంసీపీఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం వద్ద బుధవారం మిర్యాలగూడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాడింది ఎర్ర జెండా అన్నారు. నిరుపేదలకు భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి దక్కిందన్నారు. పోరాటంతో ఎలాంటి సంబంధం లేని వారు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. చరిత్రను వక్రీకరిస్తే తెలంగాణ ప్రజలు క్షమించరన్నారు రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల మిగులు భూములున్న వాటిని పేదలకు పంచే శక్తి పాలకవర్గాలకు లేదు అన్నారు దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతుందని ఊటకడవాలంటే ఏదోఒక పని కావాలని ఎంత ఉన్నత చదువులు చదివినా అర్హతకు తగిన ఉద్యోగం రావడం లేదన్నారు నిరుద్యోగాన్ని రూపుమాపేస్తామని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మూడుసార్లు అధికారంలో ఉన్న రోజుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దిగజారుతున్నాయన్నారు. రాష్ట్రం, దేశంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారన్నారు ప్రజలు వెనుకడుగు వేయకుండా కమ్యూనిస్టుల నాయకత్వంలో ఎర్రజెండా చేత పట్టుకుని పోరాడినారన్నారు కార్యక్రమంలో ధీరావత్ మోహన్ నాయక్ మచ్చ సైదులు రమేష్ రామాంజి జ్యోతి మంద మల్లేష్ ఏపూరి రవి గడ్డి వీరయ్య అమరవరపు బాలయ్య కమలమ్మ గురువయ్య శీను మౌనిక లింగమ్మ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఫోటోఎక్స్ పోకు రావాలని కేఎల్ఆర్ కు ఆహ్వానం

### ఈనెల 22 నుంచి 27వరకు మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలులి

### బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో కేఎల్ఆర్ కార్యాలయంలో బుధవారం .తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియా గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న హైదరాబాద్ ఫోటో్ట్రేడ్ ఎక్స్ పోకు ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు. తుక్కుగూడ కార్యాలయంలో... హైదరాబాద్ ఫోటో ఎక్స్ పో రాష్ట్ర సదస్సు పోస్టర్ ను కేఎల్ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫోటో, వీడియా గ్రాఫర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు.ఈనెల 19,20,21 తేదీల్లో నార్సింగి ఓం కన్వెన్షన్ జరిగే వర్క్ షాపులో ఫోటోగ్రఫిలో వచ్చే ఆధునాతన మార్పులను వివరిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అంతకు ముందు... బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో ఈనెల 22 నుంచి 27వరకు జరిగే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వేదపండితులు కిచ్చెన్నగారికి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమం, రెవెన్యూ శాఖ లక్ష్యాలను అమలు జరపడంలో జిపిఓ లు బాధ్యతాయుతంగా ఉండాలి

### సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ అక్టోబర్ 17:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో కొత్తగా నియమించబడిన గ్రామ పరిపాలన అధికారు(జీపీఓ)లకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారం సబ్-కలెక్టరేట్ లో ప్రారంభమైంది.మొదటి రోజు బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూమాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రెవెన్యూ శాఖ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని, బాధ్యతాయుతంగా తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాల్సిందిగా జీపీఓలకు సూచనలు చేశారు. అలాగే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా అంకితభావంతో, నిజాయితీతో పని చేయాలని జీపీఓలను ఆదేశించారు.కార్యక్రమంలో సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు సురేష్, కృష్ణయ్య, రఘులు పాల్గొన్నారు.

## సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించిన అందెల

### రామకృష్ణ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలు



వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 :

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సుల్తానపూర్ గ్రామ ప్రజలకు శుభవార్త గత 6 సంవత్సరాలుగా అందుబాటులో లేని ఆర్టీసీ బస్సు సౌకర్యం బుధవారం నుండి తిరిగి ప్రారంభమైంది.ఈ బస్సు ప్రారంభం కోసం గ్రామ ప్రజల తరపున అనేకసార్లు ప్రయత్నాలు జరిగాయి. ముఖ్యంగా 10 రోజుల క్రితం మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు మిదాని డిఎం తో మాట్లాడి గ్రామ ప్రజల అవసరాన్ని వివరించారు. దాని ఫలితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో రాళగుండం రామకృష్ణ రెడ్డి ప్రత్యేక చొరవ ఎంతో కీలకమైంది. ఆయన నిరంతర కృషి, పట్టుదల వల్లే బుధవారం సుల్తానపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు తిరిగి వచ్చింది.గ్రామ ప్రజల అందరూ రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు అలాగే మిదాని డిపో మేనేజర్ కి, ఈ సౌకర్యం కల్పించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు. తెలియజేశారు




## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తకు ఆర్థిక సహాయం

### - రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్

కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొత్తల్ల చెన్నయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. ఈ విషయాన్ని చెదురుపల్లి శ్రీశైలం ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలజీ సింగ్ చెన్నయ్య గారి కుటుంబానికి నిత్యావసర సరుకులు 25 కేజీల బియ్యం, నగదును అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శేషి రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ గౌసుద్దిన్, డీలర్ రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల పాండు,పోలె రవి, యువనాయకులు చెదురువల్లి శ్రీశైలం, మార్చాల శ్రీనివాసులు, ఫక్రుద్దీన్, మేకల స్వామి పాల్గొన్నారు.

# వీర తెలంగాణ పోరాట స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతాం...

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 17 : వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా భువనగిరి నుండి బస్సు యాత్ర చౌటుప్పలకు విచ్చేసి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి బస్టాండు ఆవరణలో చాకలి ఐలమ్మ, కామ్రేడ్ ధర్మ భిక్షం విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండి జహంగీర్ విచ్చేసి మాట్లాడుతూ, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్యన జరిగిన మత ఘర్షణగా చిత్రీకరించడానికి మతోన్మాద బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. ఆనాడు నైజం నవాబు కాలంలో తెలంగాణ పల్లెల్లో భూస్వాములు, జాగిర్దారులు, జమీందారులు, దోపిడీ లు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలను కులాం మతాలకు అతీతంగా సాయుధ రైతాంగ పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ, దున్నే వాడికి భూమి కావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూములను గుంజుకుని వేల ఎకరాలు పంచిన చరిత్ర కమ్యూనిస్టు లేదని అన్నారు. వెట్టి చాకిరి పోవాలని సబ్బండ జాతులతో పాటు వృత్తిదారులను ఐక్యం చేసి పోరాడిన చరిత్ర ఎర్రజెండాదని అన్నారు. ఆనాటి చరిత్రను బిజెపి వక్రీకరిస్తూ ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. నాటి పోరాటంలో బలైన మమ్మద్ బదంగి, సోయబుల్లాఖాన్, ముగ్దుమ్ మోహినుద్దిన్, లాంటివారు ముస్లింలేనని తెలిపారు . నాటి పోరాటంలో ఎటువంటి పాత్రలేని బిజెపి, ఆర్ఎస్ఎస్, ఉద్యమంలో పాల్గొనలేదని అన్నారు. నాటి పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు



ప్రాణాలు అర్పించి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటే మతం వాదులు చరిత్ర కలిగిన ఎర్రజెండా పార్టీలను వక్రీకరించడం చాలా దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మాటూరు బాలరాజు, వెంకటేష్, బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు, ఎండి పాషా, గోశిక కరుణాకర్, బండారు నరసింహ, పల్లె మధు, బాదరాజు దశరథ, బత్తుల దాసు, కొండ శ్రీశైలం, చింతల సుదర్శన్, అంజిరెడ్డి, బోయ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఒకేరోజు పలు కార్యక్రమాలు రావడంతో బిజెపి నాయకుల్లో ఉత్సాహం నెలకొంది. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా కల్వకుర్తి బీజేవైఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు భారీ ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యురాలు రమ్య సౌజన్య ప్రారంభించారు. పెద్ద ఎత్తున యువకులు తరలివచ్చి 150 మందికి పైగా రక్తదానం చేశారు.తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీ దేవ్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ,జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్,సీనియర్ నాయకులు బండేల రామచంద్రారెడ్డి,సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి,పాలకూర రవి గౌడ్, అంజన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు,అభిలాష్ రెడ్డి,చందు ముదిరాజ్,అనిల్ ముదిరాజ్,మాయని రాజశేఖర్, పుట్ట చంద్రశేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద,ఎస్సీ మోర్చా అధ్యక్షులు పానుగంటి శివకుమార్,పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, కార్యదర్శి తగుల వెంకటేష్ యాదవ్, కోశాధికారి లక్ష్మీనరసింహ,చింటూ, శ్రీకాంత్,సాయి, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## 15 రోజులుగా నల్లా నీరు రావడం లేదు. బిందెలతో ఆందోళనకు దిగిన మహిళలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 1715 రోజుల నుండి త్రాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పట్టించుకునే నాధుడే కరువయ్యారని మహిళలు బిందెలతో ఆందోళనకు దిగారు. బుధవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిందెలతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులుగా నల్లా నీరు రాకపోవడంతో దగ్గరలో ఉన్న వ్యవసాయ బావులు, వాడుకలలో లేని చేత బావులు నుండి నీరు తెచ్చుకొని త్రాగడంతో విష జ్వరాలు వస్తున్నాయని, అధికారులకు నాయకులకు పలుమార్లు విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదని,నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారిపై నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అధికారులు నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బిందెలను రోడ్డుపై పెట్టి లొల్లి చేశారు. వెంటనే అధికారులు, నాయకులు స్పందించి త్రాగునీరు అందించాలని, లేనిచో గంటల తరబడి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.






## ప్రజా పాలన జెండా ను ఎగరవేసిన కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 17

తెలంగాణ రాష్ట్ర సి డి ఎం ఏ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ 2025 కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి అధ్యక్షతన స్వచ్ఛత ప్రతిజ్ఞను పుర ప్రజలు, మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధికారులు బిల్ కలెక్టర్లు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది,అందరూ పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలను అపరిశుభ్రం చేయను అని పరిశుభ్రత కోసం రోజు గంట సమయాన్ని కేటాయిస్తానని "స్వచ్ఛ ప్రతిజ్ఞ" చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ప్రముఖ రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు,మేనేజర్ అంజయ్య ఆర్ఓ శ్రీధర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, టి యంసి కవిత, ఆర్ పి లు, మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

## అసోసియేట్ ప్రొఫెసర్ గా డాక్టర్ పాల్వాయి రాజేష్



కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్ 16:ఉస్మానియా మెడికల్ కాలేజీ శ్వాసకోశ వైద్య శాఖలో డాక్టర్ రాజేష్ అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు.గతంలో ఉత్తమ వైద్యుడుగా రెండుసార్లు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పాల్వాయి రాజేష్ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ చేతుల మీదుగా సన్మానాన్ని అందుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు చేస్తున్న నిస్వార్థ సేవ తోపాటు భవిష్యత్ వైద్యులను తీర్చిదిద్దేందుకు పీజీ విద్యార్థులకు ఉన్నత విద్యను బోధిస్తున్నారు.

## మద్యం తాగి వాహన నడిపితే.. జైలుకే

### ::: ఎస్సై మాధవ రెడ్డి



కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరినీ కోర్టులో హాజరు పరచగా జూనియర్ సివిల్ జడ్జి కావ్య జాడ రెండు రోజులు జైలు శిక్ష, జరిమానా విధించారని ఎస్సై మాధవ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జడ్చర్ల పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాదర్ బాషా (25) తండ్రి అబ్దుల్లా వృత్తి డ్రైవర్, ఎల్లికల్ గ్రామానికి చెందిన బాలకృష్ణ గౌడ్ (30) తండ్రి వెంకట్ రాములు వృత్తి వ్యవసాయం ఇరువురు మద్యం సేవించి వాహనం నడపడంతో శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.



## ఊర్కొండ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలో బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముచర్ల జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. జాతీయ జెండాను పార్టీ కార్యాలయం ముందు ఆవిష్కరించారు.అదే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, బిజెపి మండల మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు పరశురాం బ్రహ్మచారి,మండల ఉపాధ్యక్షులు రేపని శ్రీను, కొమ్ము శీను,సందీప్,లక్ష్మణ్ గౌడ్, మల్లేష్, ధర్మారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## రాయికల్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిది సెప్టెంబర్ 17: జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మండల స్వర్ణకార సంఘ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవానునికి సభ్యులువిశేష పూజాలు చేసిన అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అధ్యక్షులు మూగల సంజీవచారి, కార్యదర్శి తొగిటి గోపి, పొలాస సింహచారి, ముఖ్య సలహాదారులు గన్నవరం గంగాధర్, బెజ్జారపు ప్రసాద్, బాజాజీ రమణయ్యలు, ఉపాధ్యక్షులు కడార్ల సాగర్, సింహరాజు సత్యంలు, కడార్ల శ్రీనివాస్, ఉప్పుల బ్రహ్మచారి, వట్టిమల శ్రీనివాస్, కార్యవర్గసభ్యులు వట్టి మల్ల సుధాకర్, కల్వకోట విక్రం, ఇల్లందుల మురళి, అక్కినపల్లి స్వామి, వట్టిమల్లమురళి, కడార్ల నవీన్, సింహరాజు తిరుపతి, సురేందర్, ఇల్లందుల వెంకటేష్ పొలాస నాగరాజు, ఎగ్యారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ 75 వ జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదానం శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, జిల్లా శాఖ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో మన ప్రియతమ ప్రధాని విశ్వగురు శ్రీ నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 75 వ జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదానం శిబిరం జిల్లా పార్టీ కార్యలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రాయికల్ మండలం నుండి భారీ ఎత్తున కార్యకర్తలు రక్తాధానం చేశారు. ఇట్టి కార్యక్రమం లో రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శులు బండారి సాయిరాజ్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ రాజనాల మధు, ఉపాధ్యక్షులు మోతుకూరి శ్రీను గౌడ్, దిశ కమిటీ మెంబెర్ భిక్కు నాయక్, కార్యదర్శి నల్లాల శేఖర్, జలపతి, వేణు, రాజశేఖర్, పరమేశ్వర్, మహిపాల్, జితేందర్, ధర్మరాజు, మహేష్, రాజు, రాజేశం వివిధ గ్రామాల బుత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మొగిలి కృష్ణయ్య సాగర్ మృతి గాండ్ల గూడెంలో విషాదం

### కన్నేటి పర్వతంలో మొగిలి కృష్ణయ్య సగర బంధుమిత్రులు

యాచారం వార్త మిర్రర్ ప్రతినిధి

యాచారం గాండ్లగూడెం నివాసి మొగిలి కృష్ణయ్య సగర అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న బంధుమిత్రులు యాచారం గాండ్లగూడెంలోని మొగిలి కృష్ణయ్య సాగర్ నివాసానికి చేరుకొని మృతుడి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం అంతిమయాత్రలో చింతపల్లి గూడ డప్పు చప్పులతో మొగిలి వారి బంధుమిత్రులతో అంతిమయాత్రను ఘనంగా నిర్వహించారు, ఈ అంతిమయాత్రలో ఉమ్మడి నల్లగొండ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా,రంగారెడ్డి జిల్లా సగర సంఘం నాయకులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఆలేటి యాదగిరి సాగర్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, గంట రాములు, గంట సాయి సాగర్, మొగిలి జంగయ్య సాగర్, లక్ష్మణ్ సాగర్ బంధు మిత్రులు పాల్గొన్నారు



## రాయికల్ లో ఘనంగా ప్రధాని నరేంద్రమోడీ '75'వ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17: భారత ప్రధాని నరేంద్రమోదీ '75'వ జన్మదిన వేడుకలను రాయికల్ పట్టణం మరియు మండల లోని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ పట్టణ గ్రామశాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ కి జన్మదిన సందర్భంగా పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అభిమానులకు కార్యకర్తలకు స్థానిక ప్రజలకు పండ్లు మరియు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత ప్రధానమంత్రులు బుల్లెట్ ప్రూఫ్ అద్దాల మధ్య స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకునే దుస్థితి ఉండేదని విమర్శించారు. నేడు నరేంద్రమోదీ భారత్ ను ప్రపంచ దేశాల్లోనే అగ్రస్థానంలో నిలుపుతూ ఈ దేశ ఘనత ను విశ్వవ్యాప్తంచేస్తున్నారన్నారు.బీజేపీ కార్యకర్తలు ప్రధాని జన్మదిన సందర్భంగా సామాజిక సేవా, రక్తదాన శిబిరాలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నమ న్నారు. మోదీ నాయకత్వంలో భారతదేశం అనేక సంస్కరణలు, ఆర్థిక సామాజిక అభివృద్ధితో అంతర్జాతీయ గుర్తింపును సాధించిందని, ఆయన సామాన్య జీవనం, అసాధారణ నాయకత్వ ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తినిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేకపోతున్నారా? మీకున్న ఆప్షన్స్ ఇవే!

క్రెడిట్ కార్డు వాడని వాళ్లు ఈ రోజుల్లో చాలా తక్కువమందే ఉంటారు. ఒకసారి క్రెడిట్ కార్డు వాడడం మొదలుపెడితే.. నెలనెలా వాడకం పెరుగుతూనే ఉంటుంది తప్ప తగ్గదు. ఇలా కొంతకాలానికి క్రెడిట్ కార్డులు, వాటి బిల్లులు పెరిగి కట్టలేని పరిస్థితి వస్తుంది. ఇలాంటప్పుడు ఏం చేయాలో తెలియక ఇబ్బంది పడతుంటారు చాలామంది. అసలు ఈ పరిస్థితిలో మీకు ఎలాంటి ఆప్షన్స్ ఉంటాయంటే..ఆదాయం సరిపోని పరిస్థితుల్లో కాస్త భరోసాగా ఉంటుందనే ఆలోచనతో చాలామంది క్రెడిట్ కార్డు తీసుకుంటుంటారు. అయితే కొంతకాలానికి క్రెడిట్ కార్డు అనేది ఒక అలవాటుగా మారుతుంది. అవసరంలేని ఖర్చులకు కూడా క్రెడిట్ కార్డును వాడుతూ.. లేనిపోని భారాన్ని పెంచుకుంటుంటారు. లేదా కొన్ని అనుకోని ఖర్చుల వల్ల పేమెంట్ సమయానికి బిల్లు కట్టలేని పరిస్థితి రావొచ్చు. ఇలాంటప్పుడు ఏం చేయాలంటే..రిక్వెస్ట్ చెయొచ్చుఅనుకోని ఖర్చుల వల్ల.. అంటే ఏదైనా హెల్త్ ఎమర్జెన్సీ వల్ల లేదా ఉద్యోగం రిజైన్ చేయడం వంటి కారణాల వల్ల బిల్లు కట్టలేని పరిస్థితి వస్తే ముందుగా ఆయా క్రెడిట్ కార్డు కంపెనీలకు ఫోన్ చేసి విషయాన్ని చెప్పొచ్చు. మీ కారణం జెన్యూన్ అనిపిస్తే.. ఆయా మేనేజర్లు వడ్డీ రేటు తగ్గించడం లేదా ఈఎంఐ టెన్యూర్ ని పొడిగించడం లేదా డేట్ మార్చడం వంటి వెసులు బాట్లు కల్పిస్తారు. అయితే ఇది పూర్తిగా కంపెనీ మేనెజర్ నిర్ణయాన్ని బట్టి ఉంటుంది.

# భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం వేడుకలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 17 : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. భారతదేశానికి 15/8/1947 స్వాతంత్రం వస్తే తెలంగాణ లో నిజాం నిరంకుశ పాలన మరియు రజాకార్ల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా ఉన్న సమయంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో తెలంగాణకు 17/9/1948 సంవత్సరంలో నిజాం నవాబు నుండి తెలంగాణకు విముక్తి కలిగింది. ఆరోజు నిజంగా తెలంగాణకు పర్వదినం తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీ లో త్రివర్ణ పతాకం ఎగురవేయడం జరిగింది..అప్పటి రజాకార్ల దురగాతాలను కల్లారా చూసిన స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి బొడ్డు నరసింహారెడ్డి(96 సంవత్సరాలు) ని, మరియు గర్దాసు శ్రీరాములు (95 సంవత్సరాలు) చౌటుప్పల గారిని మున్సిపల్ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి చొరవతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా బీజేవైఎం చౌటుప్పల ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరంలో చౌటుప్పల మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.మున్సిపల్ పరిధిలోగల అమ్మానాన్న అనాదుల ఆశ్రమంలో మున్సిపల్ సీనియర్ నాయకులు కాసుల వెంకటేశం గౌడ్ సరస్వతి దంపతులచే సుమారు 600 మంది అనాధలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది 6. విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు పాల్గొనడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య,సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి,సేవా పక్వాడ్ - 2025 కన్వీనర్ ఆలే చిరంజీవి,లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగోని దీపిక, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ దిండు భాస్కర్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు కట్ట కృష్ణ, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, ఊడుగు వెంకటేశం గౌడ్,బత్తుల జనార్ధన్ గౌడ్, కడారి ఐలయ్య యాదవ్, ఊదరి రంగయ్య,తడక సురేఖ, చికూరి వెంకటేశం,కడవేరు పాండు, కొండాపురం దుర్గయ్య, గోశిక పురుషోత్తం మున్సిపల్ జనరల్ సెక్రెటరీలు బుడ్డ సురేష్ తోకల సాయికుమార్ బీజేవైఎం మున్సిపల్ కన్వీనర్ వరగంటి భాను ప్రకాష్ గౌడ్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు యాదవ్ రమాకాంత్ పర్నే శేఖర్ రెడ్డి ఎ.మల్లేశం బంగారు రమేష్ రాజశేఖర్ గౌడ్ కె.వెంకట్ రెడ్డి బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి కడ్తాల శ్రీను బోల్లెమోని శ్రీశైలం సిలువేరు సురేష్ కనకాచారి బి లింగస్వామి బి గణేష్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

### - మీర్పేటలో రక్తదానం లో పాల్గొన్న 75 మంది యువకులు



వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17 :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మీర్పేట్ కార్పొరేషన్ 1 వన్ బిజెపి పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి ప్రధాన కార్యదర్శులు ఇంద్రావత్ రవి నాయక్, ధ్యాసాన్ని తిరుపతిరెడ్డి అధ్యర్యంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి, అనంతరం విశ్వకర్మ జయంతి సందర్భంగా పూజలు నిర్వహించి మున్సిపల్ కార్పొరేషన్ కార్మిలను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినన్ని పురస్కరించుకొని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లొ మహా రక్త దాన శిబిరన్ని నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ విశ్వ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన నేత ప్రతి భారతీయుని గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు, మన ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు అందేలా శ్రీరాములు యాదవ్ విచ్చేసి రక్తదానం ఇచ్చిన వారికి సర్టిఫికెట్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు రాష్ట్ర మండల కార్పొ రేషన్ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా సోదరిమణులు పాల్గొన్నారు

# శంకరపల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### ప్రధాని నరేంద్ర మోది జన్మదిన వేడుకలు



శంకర్పల్లి: సెప్టెంబర్ 17వార్త మిర్రర్:శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం, నరేంద్ర మోది జన్మదిన వేడుకలు మండల మున్సిపల్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రవి తొండ చారిటబుల్ ట్రస్ట్ (చైర్మన్ %ఁ% వ్యవస్థాపకులు) తొండ రవి మాట్లాడుతూ నరేంద్ర మోదిని ఈ దేశ ప్రజలు తమ నెత్తిన పెట్టుకుంటున్నారు అంటే, ఆయనను తమ వాడిగా వారు భావించారని అర్థం. ఆయన అభిమానించే సైద్ధాంతిక భావజాలాన్ని అంగీకరించారనీ అర్థం. నరేంద్ర మోది ఈ దేశంలో గత కొన్నిదశాబ్దాలుగా పెరుగుతున్న అవినీతి, కుంభకోణాలు, దుర్వినియోగ రాజకీయాలను, తమను పట్టి పీడిస్తున్న నిరుద్యోగం, అధికధరలు, ఆకలి, అక్షరాస్యతలేమి వంటి సమస్యలకు తమకో విముక్తి కలిగిస్తాడని ప్రజలు విశ్వసించారని అర్థం. ఒక ముక్కలో చెప్పాలంటే, ఇన్నిదినాలుగా ఇబ్బందిపడుతున్న ప్రజలకు నరేంద్ర మోది పాలన ఒక ప్రత్యామ్నాయంగా కనిపించిందని అర్థం. నరేంద్ర మోది ఏది చేసిన ప్రజలకు కొత్తగా కనిపించింది అర్థం. ఒక విశ్వాసం, నవీనతను ప్రజలు కోరుకుంటున్నందువల్లే ఇవాళ ప్రజలకు మోది అర్హత దైవం అయ్యాడు. భారతదేశం నా మాతృభూమి, నా కన్న తల్లి, అఖండ భారత్ నా లక్ష్యంగా అందుకు నిర్విరామంగా కృషి చేస్తు 18 గంటలు పని చేస్తున్నారు. ఇటువంటి నాయకుడి జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా వందనం చేసి, నరేంద్ర మోది చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి, సుమారు 500 మంది పేద ప్రజలకు పండ్లు, బ్రెడ్ వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు మిరియాల కాశీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు నర్సింహ రెడ్డి, చేవెళ్ళ జయరాం రెడ్డి, కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నారేగూడెం నర్సింహ రెడ్డి, సీనియర్ నాయకులు కుమార్, అమరేందర్ రెడ్డి, ప్రవీణ్, హరీష్ చారి, భవాని నందు, ఎర్రోళ్ల రాజ్ కుమార్, బోరంపేట ఆనంద్, శంకర్ గౌడ్, బద్దం రామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గుండ్ర మధు మోహన్ రెడ్డి పాల్గొనారు.

# రాసాల జయంతుసాగర్‌కు గ్రామస్తుల, బంధుమిత్రుల కన్నీటి వీడ్కోలు

### అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్





ఉమ్మడి నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... మంగళవారం రోజు బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్ కుమారుడు రాసాల జయంత్ తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కర్నె ప్రభాకర్ సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చేరుకుని రాసాల వెంకటేష్ కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. కర్నె ప్రభాకర్ కు తన కుమారుడి మరణం విషయాన్ని చెప్పుకొని వెంకటేష్ బోరున విలపించారు, నా ఒక్కగానొక్క కొడుకు నాకు అన్యాయం చేసి వెళ్లిపోయాడు అన్నా అని రోదిస్తున్న సందర్భం అక్కడ ఉన్న వారి అందరిని ఎంతగానో కలచివేసింది. అంతిమయాత్ర కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపూర్ మాజీ గ్రామ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, చిలువేరు బిక్షం, ఇతర పార్టీల నాయకులు, గ్రామస్తులు, రాసాల వెంకటేష్ మిత్రులు మరియు బంధువులు పాల్గొన్నారు.

# పోస్టాఫీస్‌లో అదరిపోయే స్కీమ్.. రూ.2 లక్షలతో రూ.30 వేలు వడ్డీ.. ఫుల్ డిటైల్స్ ఇదిగో..




పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ పథకం సురక్షితమైన, నమ్మదగిన పెట్టుబడి ఎంపిక. దీనిని కేవలం రూ.1000 నుండి ప్రారంభించొచ్చు. మంచి వడ్డీ రేట్లు, పన్ను ప్రయోజనాలను అందిస్తుంది. 1 నుండి 5 సంవత్సరాల వరకు కాలపరిమితికి అందుబాటులో ఉన్న ఈ పథకంలో ఎంతైనా పెట్టుబడి పెట్టవచ్చు.మీరు ఎలాంటి రిస్క్ లేకుండా మంచి ఆదాయం ఇచ్చే పథకం కోసం చూస్తున్నారా..? అయితే పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ స్కీమ్ మీకు బెస్ట్ ఆప్షన్ కావచ్చు. దీనిని కేవలం రూ.1,000తో ప్రారంభించవచ్చు. గరిష్టంగా ఎంతైనా పెట్టుబడి పెట్టవచ్చు. పోస్టాఫీస్ పథకాలు రిస్క్ లేకుండా అద్భుతంగా ఉండడంతో మధ్య చాలా మంది వాటిలో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ పథకం అనేక ప్రయోజనాలను అందిస్తుంది.పెట్టుబడి వివరాలువడ్డీ రేట్లు: ఈ పథకం 6.9శాతం నుండి 7.5శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. పెట్టుబడి కాలం పెరిగేకొద్దీ వడ్డీ రేటు కూడా పెరుగుతుంది. ఐదేళ్ల పెట్టుబడికి అత్యధిక వడ్డీ రేటు లభిస్తుంది. పోస్ట్ ఆఫీస్ ప్రభుత్వ సంస్థ కాబట్టి, మీ డబ్బుకి పూర్తి భద్రత ఉంటుంది. డబ్బు కోల్పోయే ప్రమాదం ఉండదు.ఇతర ప్రయోజనాలుజాయింట్ అకౌంట్: ఈ పథకం కింద వ్యక్తిగతంగా లేదా కుటుంబ సభ్యులతో కలిసి జాయింట్ అకౌంట్ తెరవవచ్చు. పదేళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద కూడా ఖాతా తెరవడానికి అవకాశం ఉంది. ఐదేళ్లపాటు పెట్టుబడి పెడితే, మీరు పన్ను మినహాయింపు ప్రయోజనాలను పొందవచ్చు.విత్ డ్రా రూల్స్..ఈ పథకంలో డబ్బును మధ్యలో తీయడానికి కొన్ని నియమాలు ఉన్నాయి.6 నెలల లోపు: మీరు డబ్బును తీయలేరు.6 నెలల నుండి ఏడాది లోపు: మీరు పొదుపు ఖాతాకు సమానమైన వడ్డీ రేటు మాత్రమే పొందుతారు.1 సంవత్సరం తర్వాత: మీకు నిర్ణీత వడ్డీ రేటు కంటే 2శాతం తక్కువ వడ్డీ లభిస్తుంది.ఎంత రాబడి పొందవచ్చు..?ఉదాహరణకు.. మీరు పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్‌లో ఐదేళ్లపాటు రూ.2 లక్షలు డిపాజిట్ చేస్తే.. మీకు మొత్తం రూ.29,776 వడ్డీ వస్తుంది. అంటే ఐదేళ్ల తర్వాత మీ చేతికి రూ.2,29,776 వస్తుంది. రిస్క్ లేకుండా గణనీయమైన మొత్తాన్ని పెంచుకోవాలనుకునేవారికి ఈ పథకం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పథకం గురించి మరింత సమాచారం కావాలంటే, మీరు సమీపంలోని పోస్ట్ ఆఫీస్‌ను సంప్రదించవచ్చు.